BHARATH SAMACHAR DIGITAL

8, అక్టోబర్ 2025, బుధవారం | భారత్ సమాచార్

# బోధన్ పరిధిలో 18 కొత్త వైన్స్ షాపులకు దరఖాస్తుల ఆహ్వానం




**భారత్ సమాచార్.నెట్, నిజామాబాద్ జిల్లా :** బోధన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 18 కొత్త వైన్స్ షాపుల నిర్వహణ కోసం దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి.భాస్కర్ రావు తెలిపారు. ఈ కొత్త షాపులలో ఎస్సీలకు (బోధన్-1, కోటగిరి-1), అలాగే శాటాపూర్ ప్రాంతంలో గౌడ్ కమ్యూనిటీకి ఒకటి చొప్పున రిజర్వ్ చేయబడ్డాయి.

దరఖాస్తుదారులు రూ. 3 లక్షల నాన్-రీఫండబుల్ చలానా లేదా డీ.డీ.తో ఈనెల ఈనెల 18 వరకు నిజామాబాద్ DPEO కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

అవసరమైన పత్రాలలో ఫారం, చలానా ఒరిజినల్, 3 ఫోటోలు, ఆధార్, పాన్ కార్డులు, కాస్ట్ జిరాక్స్ తప్పనిసరి. ముఖ్యంగా, లైసెన్స్‌ల కేటాయింపు కోసం లక్కీ డ్రాను ఈనెల 23న నిర్వహించనున్నారు. ఎంపికైన షాపులు డిసెంబర్ 1 నుంచి కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంటాయని అధికారులు స్పష్టం చేశారు.

**మరిన్ని కథనాలు :**

గ్రేవీ షరీఫ్ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

© 2025 Bharath Samachar